ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 192 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | శుక్రవారం18- 10 - 2024 | వెల - 2 | Digital Edition






# నంద్యాల కీర్తిని ఖండాంతరాలు చాటిన బైరెడ్డి శబరి

ఢిల్లీ ప్రతినిధి అక్టోబర్ 17 (రిపబ్లిక్ న్యూస్)






## భారత్, ఆస్ట్రేలియా దేశాల బంధం బలోపేతం అయితేనే మానవాళి మనుగడ మెరుగుపడుతుంది

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతోంది

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

కొన్ని సంవత్సరాలుగా నా భారత దేశం 4జీ 5జీ ని అన్ని రంగాలలో విస్తరించిందని,

మమ్మల్ని ఒకప్పుడు ఫ్రాగిల్ ఫైవ్ అని పిలిచేవారని,

బలహీనమైన ఐదు నుండి, మేము ఇప్పుడు మొదటి ఐదు స్థానాలకు చేరుకున్నామని, త్వరలో ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థలకు భారత దేశం చేరుకుంటుందని,

మా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే ఇది సాధ్యమైనదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

గురువారం ఆస్ట్రేలియా మెల్ బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ ఉభయ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆస్ట్రేలియా పార్లమెంట్ ఉభయ సభలో ఆమె మాట్లాడుతూ

భారతదేశ జనాభా, శాస్త్రీయ ఆధారం, పారిశ్రామిక బలంతో పాటు స్వాభావిక సృజనాత్మకత, శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశం, ఆస్ట్రేలియా యొక్క సాంకేతిక, శాస్త్రీయ, శక్తి నైపుణ్యాలను జోడించినప్పుడు మానవాళి ప్రయోజనం కోసం భారత్ ఆవిష్కరణలను రూపొందించడంలో సహాయపడతాయన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో గత దశాబ్దంలో భారతదేశంలోని అన్ని గృహాలు విద్యుదీకరించబడ్డాయని, పేదలకు 4 కోట్లకు పైగా పక్కా గృహాలు నిర్మించబడ్డాయని, స్వచ్ఛమైన తాగునీరు 11 కోట్ల కుటుంబాలకు చేరుతుందని , 10 కోట్లకు పైగా కుటుంబాలకు గృహ గ్యాస్ కనెక్షన్లు అందించబడ్డాయని, 11 కోట్లకు పైగా గృహ మరుగుదొడ్లు నిర్మించబడ్డాయని, 34 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజారోగ్య బీమా పథకం కిందకు తీసుకురాబడ్డారని, ఈ చర్యలన్నింటి ఫలితంగా 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి విముక్తి పొందారని, ఇది మా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నవ భారతం అని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు

2024లో ప్రజలు మోదీని దేశ నాయకుడిగా ఎన్నుకోవడమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆయనకు పూర్తి మద్దతునిస్తున్నారని,

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడు క్లీన్ స్వీప్ చేశారని . భారతదేశంలో పెట్టుబడి సంస్కరణలను ప్రారం భించిన వ్యక్తి అయినందున చంద్రబాబు పేరు ప్రపంచ వ్యాప్తంగా సుపరిచితం అయిందని, చంద్రబాబు నాయుడు పాలనలో హైదరాబాద్ భారతదేశానికి సాంకేతిక రాజధానిగా మారిందని, ఆంధ్రరాష్ట్రానికి వాణిజ్య సంబంధాల గొప్ప చరిత్ర ఉందని, భారతదేశ మహిమాన్విత సంవత్సరం శిఖరాగ్రంలో ఉన్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ గణనీయమైన సహకారం అందించిందని, మా కొత్త రాజధాని అమరావతి ఒకప్పుడు భారతదేశం కలిగి ఉన్న ఈ అద్భుతమైన గతానికి నిదర్శనం అని ఆమె చెప్పారు.

ఆస్ట్రేలియా, భారతదేశం కేవలం హిందూ మహాసముద్రం ద్వారా మాత్రమే కాకుండా, పెద్ద భారతీయ ప్రవాసులతో కలిసి ఉన్నాయని, భారతదేశం, ఆస్ట్రేలియా గేమ్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడా ఈవెంట్‌లలో ఒకటిగా ఉన్న క్రికెట్ ద్వారా మా సంబంధం మరింత బలపడిందని ఆస్ట్రేలియా పార్లమెంట్ ఉభయ సభలనుద్దేసించి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు.

మన రెండు దేశాల సంస్థలు, ప్రజలు, సంస్కృతి, చరిత్ర సంప్రదాయాలు కొత్త ప్రపంచ క్రమాన్ని రూపొందిస్తాయని నేను ఖచ్చితంగా నమ్ముతున్నానని, నేను మీ–కెరెన్‌ను అనుకరించినందుకు మీ అందరికీ మరోసారి ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నానని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.

### నంద్యాల కీర్తిని ఖండాంతరాలు చాటిన ఎంపీ బైరెడ్డి శబరి

మొదటిసారి నంద్యాల పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికైన వైద్యురాలు లోక్ సభ టిడిపి ఫ్లోర్ లీడర్ ఎంపీ బైరెడ్డి శబరి విదేశాలలో భారతదేశ పార్లమెంటు తరపున భారతీయ ప్రతినిధిగా పర్యటిస్తూ నంద్యాల కీర్తిని ఖండాంతరాలుగా చాటుతున్నడం విశేషం. నంద్యాల నుండి ఎన్నికైన మహిళా ఎంపీగా లోక్సభలో రాష్ట్రం యొక్క ప్రయోజనాలకు తన బలమైన వాక్చాతుర్యంతో వివరిస్తూ కొద్ది కాలంలోనే దేశంలోని అన్ని పార్టీల పార్లమెంట్ సభ్యుల నుండి మన్ననలు అందుకున్నారు. అనతి కాలంలోనే ఆస్ట్రేలియా విక్టోరియా పార్లమెంట్ భవనంకు ముఖ్యఅతిథిగా వెళ్లడం వెళ్లిన ప్రతిచోట భారతీయత చాటుతున్న బైరెడ్డి శబరి నిరాడంబరత,ప్రవర్తన ,మాట తీరుతో ఆస్ట్రేలియన్ పార్లమెంటు సభ్యులందరిని ఆకట్టుకున్నట్లు భారత దేశంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అంతటా చర్చనీయాంశం అయింది.

## నంద్యాల శాంతిరాం హాస్పిటల్ వద్ద రోడ్డు ప్రమాదం.. యువతి మృతి.



నంద్యాల క్రైం. అక్టోబర్ 17.( రిపబ్లిక్ న్యూస్):. నంద్యాల సమీపంలోని శాంతిరం హాస్పిటల్ వద్ద రోడ్డు ప్రమాదం జరగడంతో ఒక మహిళ మృతి చెందగా మరో వ్యక్తి గాయపడడంతో శాంతిరాం హాస్పిటల్ కు తరలించారు . సర్వీసు రోడ్డు నందు మోటార్ సైకిల్ ను ఆర్టిసి బస్సు డి కొనడంతో ప్రమాదం సంభవించినట్లు తెలుస్తుంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృత్యురాలు వెలుగోడు మండలానికి చెందిన మహిళగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

## మండ్లెం గ్రామంలో సిసి రోడ్లకు భూమి పూజ చేసిన టీడీపీ నేత గుండ్రెడ్డి మోహన్ రెడ్డి.



నందికొట్కూరు, అక్టోబర్17, (రిపబ్లిక్ న్యూస్) : నందికొట్కూరు నియోజకవర్గంలోని జూపాడు బంగ్లా మండలంలోని మండ్లెం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఉపాధి హామి నిధుల వ్యయం రూ.67.50 లక్షల రూపాయలతో టిడిపి సీనియర్ నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పి .కృపమ్మ , ఎంపిడిఓ గోపి కృష్ణ ,ఏ ఈ పి ఆర్ %ఉ% ఆర్డబ్ల్యూఎస్, ఏపీవో , గుండ్రెడ్డీ తిరుపతి రెడ్డి, గోపు జయరామిరెడ్డి , వైస్ సర్పంచ్ పద్మవతమ్మ ,వార్డ్ మెంబర్లు మధు ,వెంకటేశ్వర్లు ,అల్లబకస్ మరియు పంచాయతీ సెక్రటరీ సుబ్బారెడ్డి సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సొంతగడ్డపై టీమిండియా చెత్త రికార్డు

**బెంగళూరులో టీమిండియా ఐ న్యూజిలాండ్**
**తొలి ఇన్నింగ్స్ లో టీమిండియా 46 ఆలౌట్**
**గతంలో సొంతగడ్డపై 75 పరుగులకు ఆలౌటైన భారత్**
**37 ఏళ్ల నాటి రికార్డు తెరమరుగు**




న్యూజిలాండ్ తో మొదటి టెస్టులో టీమిండియా తన తొలి ఇన్నింగ్స్ లో అనూహ్య రీతిలో 46 పరుగులకే కుప్పకూలింది. పిచ్ పై ఉన్న తేమ పరిస్థితులను సద్వినియోగం చేసుకున్న కివీస్ పేసర్లు టీమిండియా బ్యాటింగ్ లైనప్ ను హడలెత్తించారు. ఈ ఇన్నింగ్స్ ఫలితంగా టీమిండియా ఓ చెత్త రికార్డు మూటగట్టుకుంది. సొంతగడ్డపై టీమిండియాకు టెస్టుల్లో ఇదే అత్యల్ప స్కోరు.

ఇప్పటివరకు టెస్టుల్లో టీమిండియా అత్యల్ప స్కోరు 75 పరుగులు. 1987లో ఢిల్లీ టెస్టులో వెస్టిండీస్ పై భారత్ 75 పరుగులకే ఆలౌటైంది. 37 ఏళ్ల నాటి ఈ రికార్డు నేటితో తెరమరుగైంది.

ఇక విదేశాల్లో టీమిండియా అత్యల్ప స్కోరు 36 పరుగులు. 2020లో ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా టీమిండియా అడిలైడ్ టెస్టులో 36 పరుగులకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఆ ఇన్నింగ్స్ తర్వాత భారత్ మరోసారి 50 పరుగుల లోపే ఆలౌట్ కావడం మళ్లీ ఇవాళే చోటుచేసుకుంది.

**ఓ ఇన్నింగ్స్ లో ఐదు డకౌట్లు... ఇది రెండోసారి**

ఇవాళ న్యూజిలాండ్ చేతిలో భారత్ 46 పరుగులకే ఆలౌట్ కాగా, అందులో ఐదు డకౌట్లు ఉన్నాయి. సొంతగడ్డపై ఓ ఇన్నింగ్స్ లో టీమిండియా బ్యాటర్లు ఐదుగురు డకౌట్ కావడం ఇది రెండోసారి. 1999లో మొహాలీ టెస్టు మ్యాచ్ లో ఐదుగురు టీమిండియా ఆటగాళ్లు సున్నా చుట్టారు. ఆ మ్యాచ్ కూడా న్యూజిలాండ్ తోనే కావడం గమనార్హం.

## ఏపీలో భారీ వర్షాలు..

**తడ వద్ద తీరం దాటిన వాయుగుండం**
**భారీ వర్షాలతో పలు జిల్లాలు అతలాకుతలం**
**శ్రీ సత్యసాయి జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న చిత్రావతి**
**పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు**
**తీరంలో భయపెడుతున్న రాకాసి అలలు**
**వర్షాలపై కలెక్టర్లతో చంద్రబాబు సమీక్ష**

వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు ఏపీ ప్రజలను మరోమారు భయం గుప్పిట్లోకి నెట్టాయి. రాయలసీమ సహా పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. విశాఖ, కాకినాడ తీరాల్లో పెద్ద ఎత్తున ఎగసిపడుతున్న అలలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. విశాఖ ఆర్కేబీచ్ వద్ద అలలు భీకర శబ్దంతో దుకాణాల వరకు వచ్చి తాకుతున్నాయి. కాకినాడ జిల్లా ఉప్పాడ వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. తీరంలో రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. చెట్లు, విద్యుత్తు స్తంభాలతోపాటు పలు ఇళ్లు నేలమట్టమయ్యాయి. అంతర్వేదిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. కోనసీమ జిల్లాలోని ఓడలరేవు తీరంలో అలలు ఉధృతంగా ఎగసిపడుతున్నాయి. గత ఆరు గంటలుగా 22 కిలోమీటర్ల వేగంతో కదిలిన వాయుగుండం తిరుపతి జిల్లా తడ వద్ద తీరం దాటింది. అనంతరం అల్పపీడనంగా బలహీనపడింది. భారీ వర్షాల నేపథ్యంలో శ్రీసత్యసాయి జిల్లా సీకేపల్లి మండలం వెల్దుర్తి సమీపంలోని చిత్రావతి వద్ద నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఫలితంగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాలు ముంచెత్తుతుండడంతో కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**వాల్మీకి మహర్షి రచించిన “రామాయణం మహాకావ్యం” సమస్త మానవాళికి ఆదర్శం**

నంద్యాల క్రైం, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్): పట్టణంలోని బొమ్మసత్రం వద్ద గల పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో గురువారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జన్మించిన పుణ్యభూమి భారతదేశం.ఈ తరం వారు వాల్మీకి మహర్షి లాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తి పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతారు. అలాంటి ఓ మహనీయుడు వాల్మీకి మహర్షి అని నేడు ఆయన జయంతిని మనం జరుపుకుంటున్నాము. వాల్మీకి మహర్షి గారు గొప్ప మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణం లాంటి మహాకావ్యాన్ని రచించి, సమాజానికి




అందించిన వాల్మీకి మహర్షి చూపిన దారిలో మనందరం నడవాలని, నేడు ఆయన జయంతి సందర్భంగా మనమందరం వాల్మీకి మహర్షిని స్మరించుకొంటూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్మడు రిజర్వ్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఆర్ఐ మంజునాథ్, నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్షరాస్యత తోనే మానవ వనరుల అభివృద్ధి

**‘ఉల్లాస్’ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు**
**స్వచ్ఛంద ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ద్వారా బోధన**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, అక్టోబర్ 17( రిపబ్లిక్ న్యూస్)::అక్షరాస్యత తోనే మానవ వనరుల అభివృద్ధి సాధ్యమవుతుందని, “ఉల్లాస్” కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.

గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉల్లాస్ కార్యక్రమం అమలు పై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నామన్నారు..ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రతి గ్రామం లో 50 ఏళ్ల లోపు ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదవడం, రాయడం నేర్పించాలన్నారు..స్వయం సహాయక సంఘాల్లో ఉన్న వారిని చింత ఉపాధ్యాయులు గా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు..వీరితో పాటు సచివాలయ ఉద్యోగులను కూడా ఇందులో భాగస్వాములు చేయాలన్నారు..ప్రతి సచివాలయ ఉద్యోగి సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఐదు నుండి పదిమంది నిరక్షరాస్యులను ఎంపిక చేసుకుని చదువు చెప్పేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జడ్పీ సీఈఓ ను ఆదేశించారు..వారికి వీలున్నప్పుడు తరగతులు బోధించేలా చూడాలని కలెక్టర్ సూచించారు.. తరగతులకు సంబంధించిన మెటీరియల్, వీడియోలను వాట్సప్ ద్వారా సచివాలయం సిబ్బందికి పంపించేలా చర్యలు తీసుకోవాలని వయోజన విద్యా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు..

పొదుపు సంఘాల మహిళలు, సచివాలయం సిబ్బంది సర్వే చేసి గ్రామంలో నిరక్షరాస్యుల జాబితాను తయారు చేసుకోవాలన్నారు. పొదుపు సంఘాల్లో వాలంటీర్ టీచర్లను గుర్తించాలని కలెక్టర్ డిఆర్డిఎ ఎపిడి ని ఆదేశించారు.



ముందుకు వచ్చిన వాలంటరీ టీచర్లక, సచివాలయ సిబ్బందికి పురస్కారాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. తరగతుల నిర్వహణకు అంగన్వాడీ కేంద్రాలను గుర్తించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.. అక్షరాస్యతా తరగతులు సక్రమంగా నిర్వహించేలా పంచాయతీ సెక్రటరీలు, ఈవోపీ ఆర్డీలు, ఎంపీడీవోలు పర్యవేక్షణ చేయాలన్నారు.. ఎంఈఓ లు, హెడ్మాస్టర్లు, టీచర్లు సమర్థవంతంగా తరగతులు నిర్వహించేందుకు తగిన శిక్షణ, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. చదువు నేర్చుకున్న వారికి ఆరు నెలలకు ఒకసారి ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలు నిర్వహించి, సర్టిఫికేట్ అందజేయబడుతుందని కలెక్టర్ తెలిపారు..6 నెలలకు ఈ అంశం పై అన్ని మండలాల ఎంపిడిఓ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమం అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, వయోజన విద్య శాఖ డెప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డిఈఓ శామ్యూల్, డిపిఓ భాస్కర్, సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ,ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఎ ఎపిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

## నేను ఆరాధించే గొప్ప నాయకుడు ఎంజీఆర్: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**నేడు అన్నాడీఎంకే 53వ వార్షికోత్సవం**
**ఈ సందర్భంగా ‘ఎక్స్’ వేదికగా పార్టీ శ్రేణులకు పవన్ శుభాకాంక్షలు**
**మరోసారి ఎంజీఆర్‌పై తన అభిమానాన్ని చాటుకున్న జనసేనాని**
**ఎంజీఆర్ పేదల అభ్యున్నతికి కట్టుబడ్డ మహానేత అంటూ పవన్ ప్రశంస**

నేడు అన్నాడీఎంకే 53వ వార్షికోత్సవం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ నాయకత్వానికి, సభ్యులకు, ఎంజీఆర్ అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ నటుడు ఎంజీఆర్‌పై జనసేనాని మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో పవన్ ప్రత్యేకంగా చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాల వైరల్ అవుతోంది.

“ఏఐఏడీఎంకే పార్టీ నాయకత్వానికి, సభ్యులకు, మద్దతుదారులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అక్టోబరు 17, 1972న ‘పురట్చి తలైవర్’ తిరు ఎంజీ రామచంద్రన్ ద్వారా పార్టీ స్థాపించబడింది. తమిళనాడులో అన్నాడీఎంకే శరవేగంగా బలీయమైన రాజకీయ శక్తిగా అవతరించింది.

నేను అత్యంత గౌరవంగా భావించే నాయకుడు ఎంజీఆర్. పేదల అభ్యున్నతికి కట్టుబడి, ఎవరూ ఆకలితో ఉండకూడదని, ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కు ఉందని భరోసా ఇచ్చిన మహనీయుడు. ఎంజీఆర్‌ను అందరిలో ప్రత్యేకంగా ఉంచేది ఆయన దూరదృష్టిగల పాలనే. అభివృద్ధితో సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే అతని నమ్మకం తమిళనాడును దేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రాలలో ఒకటిగా మార్చింది.

ఎంజీఆర్ నాయకత్వ ప్రధాన లక్షణం కేవలం తక్షణ అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, స్థిరమైన పురోగతికి బలమైన పునాది వేయడం. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండింటికీ ఆయన నిబద్ధత శాశ్వత వారసత్వంగా మిగిలిపోయింది. ఇది వ్యక్తిగతంగా నాకు స్ఫూర్తినిస్తూనే ఉంది. అసాధారణమైన నాయకత్వంతో ఎంజీఆర్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లిన ‘పురట్చి తలైవి’ జయలలిత ఈ వారసత్వాన్ని మరింత సుస్థిరం చేశారు.

ఆమె పరిపాలన ఎంజీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా ప్రజలలో ‘అమ్మ’గా శాశ్వతమైన గౌరవాన్ని పొందింది. పొరుగు రాష్ట్రాలతో సామరస్యపూర్వక సంబంధాలను పెంపొందించడంలో ఆమె చేసిన కృషి అభినందనీయం. తెలుగు భాష పట్ల ఆమెకున్న గౌరవం ప్రశంసనీయం.

తమిళనాడు ముఖ్యమంత్రిగా పురట్చి తలైవి సెల్వి జయలలిత మరణ సమయంలో, ఆ తర్వాత ఏఐఏడీఎంకే




ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించిన వారు ఆమె అడుగుజాడల్లో నిజాయితీగా నడుస్తున్నారు. జనసేన పార్టీ తరఫున ఈ ముఖ్యమైన సందర్భంగా అన్నాడీఎంకేకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, రాష్ట్రాన్ని అభివృద్ధి, శ్రేయస్సు ఉన్నత శిఖరాల వైపు నడిపించడం వంటి వారసత్వాన్ని పార్టీ కొనసాగించాలని నేను కోరుకుంటున్నాను. తమిళ భాష, సంస్కృతి పట్ల నాకు ప్రత్యేక గౌరవం ఉంది. తమిళుల అలుపెరగని పోరాట పటిమపై కూడా నాకు ఎప్పటినుంచో గౌరవం. ఈ సందర్భంగా తిరువళ్లువర్ ఆత్మ సిద్ధులు, సాధువులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు” అని జనసేనాని తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

## మూసీ ప్రాజెక్టులో నాకేం ప్రయోజనం లేదు... నేనేం అందాల భామల కోసం పని చేయడం లేదు: రేవంత్ రెడ్డి

మూసీ ప్రాజెక్టు వల్ల తనకేమీ ఆర్థిక ప్రయోజనం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తానేమీ అందాల మేడలు... అందాల భామల కోసం పని చేయలేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మూసీ ప్రాజెక్టు వల్ల తనకు ఏమైనా ఆర్థిక ప్రయోజనం ఉందా? అని ప్రశ్నించారు. ఆదాయాన్ని పెంచాలి... పేదలకు పంచాలనేదే తమ విధానం అన్నారు.

ఇందులో తనకు స్వార్థం లేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాదని... ప్రక్షాళన అన్నారు. ఈ ప్రాజెక్టు వద్దంటే చెప్పాలని... వదిలేద్దామన్నారు. మూసీ విషం హైదరాబాద్ నగరాన్నే కాదు... నల్గొండనూ మింగుతోందన్నారు. నల్గొండ ప్రజలు ఈ అంశంపై మాట్లాడకుంటే ఎలా? అన్నారు. తనకేదో స్వార్థం ఉన్నట్లు తనను నిందిస్తున్నారని, కానీ తనను విమర్శించేది ఓ దోపిడీ దొంగ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు తనను తిడితే బాధపడనన్నారు.

**మూసీ ప్రాజెక్టు అగ్రిమెంట్ విలువ రూ.141 కోట్లు**

మూసీ ప్రాజెక్టు లక్షన్నర కోట్ల ప్రాజెక్టు అని ఆరోపణలు చేస్తున్నారని... కానీ ఇది కేవలం రూ.141 కోట్ల అగ్రిమెంట్ అని స్పష్టం చేశారు. లక్షన్నర కోట్లు అని చెప్పి మింగేయడానికి ఇదేమైనా కాళేశ్వరం ప్రాజెక్టా? అని ప్రశ్నించారు. మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఉంటున్న వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామన్నారు.

**మూసీ ప్రాజెక్టుపై విషం ఎందుకు చిమ్ముతున్నారు?**

గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహం, హైదరాబాద్ సమతామూర్తి ప్రాజెక్టును చేపట్టింది మెయిన్‌హార్ట్స్ సంస్థనే అని తెలిపారు. అదే సంస్థ మూసీ ప్రాజెక్టు చేపడితే ఎందుకు తప్పు పడుతున్నారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టుపై విషం చిమ్మడం ఏమిటని మండిపడ్డారు. తాను కెప్టెన్ వంటి వాడినని... టీమ్ అంతా వద్దంటే తాను ఒక్కడిని ఎలా అడుతానని ప్రశ్నించారు. మీరంతా వద్దంటే తాను ఈ టెండర్ క్యాన్సిల్ చేయడానికి సిద్ధమని వెల్లడించారు.

వర్షం వస్తే చెన్నై, బెంగళూరు నగరాలను చూశారా?

మూసీ పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో నగరానికి ఇబ్బందులు వస్తాయన్నారు. వర్షం వస్తే చెన్నై, బెంగళూరు నగరాలు ఎలా అవుతున్నాయో ఇప్పటికే మనం చూశామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఖమ్మం, విజయవాడ మునిగిన విషయం గుర్తించాలన్నారు. వయనాడ్ పరిస్థితిని అందరం చూశామన్నారు.

**జైలుకు పంపిస్తే తిండి వేస్ట్**

నాగోల్ సుందరీకరణ పేరుతో చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. ఈ అంశంలో వారిని జైలుకు కూడా పంపించవచ్చునని... కానీ జైల్లో తిండి కూడా వేస్ట్ అన్నారు. మూసీ ప్రాజెక్టుపై చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. అధికారం కోల్పోయాక ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అడ్డుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని విమర్శించారు.

అధికారం ముసుగులో దోచుకున్న బందిపోట్లు దొంగలు వీరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూట్యూబ్‌తో అధికారం వస్తుందని భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. అలాంటి బందిపోటు దొంగలు మూసీని అడ్డుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల ఉచ్చులో ప్రజలు పడవద్దని కోరారు. నగరంలో బఫర్ జోన్‌లో పదివేల ఇళ్లు ఉన్నాయని, వారిని ఎలా ఆదుకోవాలనేదే తమ ఆలోచన అన్నారు. ఈ నగరాన్ని ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. మూసీ విషయంలో మనం చరిత్రహీనులుగా మిగిలిపోకూడదన్నారు. మూసీ ప్రక్షాళన కోసం మంచి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. అందరి సహకారం ఉంటేనే మూసీ ప్రాజెక్టు విషయంలో ముందుకు సాగే అవకాశం ఉంటుందన్నారు.



## పాములపాడు మండలంలోని, కొత్త బానకచర్ల గ్రామానికి నేడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ రాక.



**పాములపాడు అక్టోబర్ 17 (రిపబ్లిక్ న్యూస్):**-పాములపాడు మండలంలోని, కొత్త బానకచర్ల గ్రామానికి నేడు సాయంత్రం 4 గంటలకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మూడు నెలల క్రిందట యాక్సిడెంట్లో తీవ్రంగా గాయపడిన నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకం.నాగరాజు, పాములపాడు మండల ఎంఎస్పి అధ్యక్షుడు-కనకం.శేఖర్ లను పరామర్శించడానికి వస్తున్నారనీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నందికొట్కూరు నియోజవర్గం ఇన్చార్జి. కోట.ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బి.మోహన్, బానకచర్ల ఉప సర్పంచ్ బి. నరసింహులు గౌడ్, ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు ఎన్.పుల్లయ్య, తదితర నాయకులు తెలియజేశారు. కనుక ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులందరూ పాములపాడు మండలంలోని, కొత్త బానకచర్ల గ్రామానికి రావాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు కోట.ప్రభాకర్-8464878983, కనకం. నాగరాజు-9949165967, బి. మోహన్-9618451316, ఫోన్ చేసి కనుక్కోవచ్చు అన్నారు.



## గుట్టిపాటి శేఖర్ వర్ధంతి సందర్భంగా మానవత వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం.



**పాములపాడు అక్టోబర్ 17 (రిపబ్లిక్ న్యూస్):**-పాములపాడు మండలంలోని, కృష్ణారావుపేట గ్రామానికి చెందిన గుట్టిపాటి.శేఖర్ వర్ధంతి సందర్భంగా ఎస్సార్బీసీ కాలనీలో ఉన్న మానవతా వృద్ధాశ్రమంలో ఆయన కుమారుడు గుట్టిపాటి.నాగార్జున రెడ్డి, భార్య గుట్టిపాటి.ఎల్లమ్మ, ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, అనాధలకు జి. నాగార్జున రెడ్డి, జి.ఎల్లమ్మ, గంటా. రమేష్, గంటా.శ్రీవాణి, గంటా. రత్నమ్మ, గంట.జస్విత్ లు ఆహార పొట్లాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు వృద్ధుల యోగ, క్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. మా మాదిరిగా ప్రతి ఒక్కరూ జయంతిలను కానీ, వర్ధంతిలను కానీ, ఇంకా ఇతర ఫంక్షన్లను అనాధల మధ్య చేసుకుంటే, వారి ఆకలి బాధలను తీర్చిన వాళ్ళమవుతారని, గొప్ప పుణ్యం కూడా లభిస్తుందని అన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**పాణ్యం అక్టోబర్ 17 (రిపబ్లిక్ న్యూస్):** రామాయణ రచయిత పాలిమర్శి జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించారు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి రోజును అధికారికంగా ప్రకటించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ,జిల్లా కేంద్రాలలో ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని సూచించడం గొప్ప విశేషం అన్నారు. కఠినత్వం నుంచి సరళత్వానికి మారిన జీవితాన్ని సమాజానికి అందించినటువంటి గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్షి. ఆయన వారసులుగా ఉన్నటువంటి సామాజిక వర్గం కూడా ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని సమాజానికి దోహదపడాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ లీగల్ కార్యదర్శి లాయర్ బాబు, రాష్ట్ర వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు గుజ్జుల సుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య ఆయా గ్రామాల నుండి వచ్చిన వాల్మీకి సర్పంచులు, ఎంపీటీసీలు, వాల్మీకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు.



**వెలుగోడు అక్టోబర్ 17 రిపబ్లిక్ న్యూస్** ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వెలుగోడు పట్టణ లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రప టానికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం.ఎఫ్ ఇమ్మానియేల్, మెర్సీ సొసైటీ డైరెక్టర్ సుల్తాన్ మొహిద్దీన్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎం ఎఫ్ ఇమాన్యుల్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని సంస్కృతంలో రచించారన్నారు. ఆయనను వాల్మీకులకు ఆరాధ్య దేవునిగా కొలుస్తారు అన్నారు మన రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని ప్రభుత్వ పండుగల్లో చేర్చిందన్నారు .వాల్మీకి మహర్షి ఆదికవిగాప్రసిద్ధిగాం చారన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆపియా ప్రశాంత, ఉపాధ్యాయులు నూరుల్ అమీన్, సలీం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

### వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ... జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్



**కర్నూల్ క్రైమ్ అక్టోబర్ 17 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.

వాల్మీకి చిత్రపటానికి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

వాల్మీకి మహర్షి రచించిన రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మానవతా విలువలను , ఉన్నతమైన ఆదర్శ భావాలను పెంపొందించుకోవాలని ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో సదరన్ రీజియన్ హెూమ్ గార్డ్ కమాం డెంట్ ఎం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ ఐ లు సోమశేఖర్ నాయక్, నారాయణ, జావేద్ , ఆర్ ఎస్సైలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## రామాయణ మహాకావ్యాన్ని రచించిన వాల్మీకి అందరికీ ఆదర్శం..

### విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు తెలుగు చిన్న మద్దిలేటి....



**కర్నూల్ అక్టోబర్ 17 ( రిపబ్లిక్ న్యూస్):** విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం గౌరీ గోపాల్ వైద్యశాల వద్దగల మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కర్నూలు జిల్లా అధ్యక్షులు తెలుగుచిన్న మద్దిలేటి మాట్లాడుతూ

.అడవిలో వేటాడుకుంటూ జీవించే రత్నాకరుడ నే బోయవాడు...సాక్షాత్ ధర్మమూర్తి,మానవ జాతికి ఆదర్శ ప్రాయుడైన భగవాన్ శ్రీరామచంద్రమూర్తి చరిత్రను రచించి "మహర్షి వాల్మీకి" గా చరిత్రకెక్కాడు, అంతటి అద్భుతమైన రామాయణం మహాకావ్యం రచన సులువుగా జరుగలేదు నారదమహర్షి ఆజ్ఞ తో ఆయన బోధించిన "రామనామ తారక మంత్రం" నిరంతరంగా ఎన్నోవేల సంవత్సరాలు దీక్షతో తపస్సు చేస్తున్న సమయంలో అతని చుట్టూ పుట్టలు పేరుకుపోయాయట, రత్నాకరుడిగా తపస్సు ప్రారంభించి వల్మీకం నుండి బయటికి వచ్చాడు కావునా వాల్మీకి కి గా ప్రసిద్ధి చెందాడు.అంతటి తపఃఫలమువల్లే శ్రీ రామాయణం వంటి "ఆది మహా కావ్య " రచన సాధ్యపడిందని తెలియజేశారు.

విశ్వ హిందూ పరిషత్ సామాజిక సమరసత రాష్ట్ర సభ్యులు గోరంట్ల రమణ మాట్లాడుతూ..

రామాయణం దాదాపుగా క్రీపూ 500 లో రాయబడిందనీ,భారతీయ వ్మాయములో రామాయణము ఆదికావ్యముగాను, దానిని సంస్కృతము లో రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను సుప్రసిద్ధము. అన్ని భారతీయ భాషలందును, అన్ని ప్రాంతములందు ఈ రామాయణ కావ్యము ఎంతో ఆదరణీయము, పూజనీయము.

రామాయణంలో తెలుపబడిన విషయాలననుసరించి కనీసం లక్ష సంవత్సరాల ప్రాచీనమవవచ్చని భారత దార్శనికుల నమ్మకం. రామాయణము లోని పాత్రలు ఆదర్శ జీవనమునకు ప్రమాణముగా స్వీకరింపవచ్చును.ఈ రోజున మనం పాడుకుంటున్న,చదువుకుంటున్న మహాకావ్యం రామాయణాన్ని రచించి లోకప్రసిద్ధుడైనాడని

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సందడి మహేష్ రాష్ట్ర కోశాధికారి, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, ఈపూరి నాగరాజు జిల్లా సహకార్యదర్శి, సాయిరాం జిల్లా బజరంగ్ దళ్ కన్వీనర్, శివ బజరంగ్ దళ్ సురక్ష ప్రముఖ్, తుంగా రమేష్ జిల్లా సేవా కన్వీనర్, కోరుకుంట్ల సంజీవయ్య,జయప్రకాశ్ సింగ్, మహేంద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారు

## రాయలసీమ జిల్లాల ఇంటర్మీడియట్ ఆర్జెడి రవి ని ప్రభుత్వం సరెండర్ చేసుకొని అతని అవినీతిపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి.

### ఆర్ జె డి రవి అవినీతి అక్రమాలపై నిరాహార దీక్షల పోస్టర్ విడుదల. విద్యార్థి యువజన సంఘాల డిమాండ్.



స్థానిక నంద్యాల పట్టణంలోని జేఏసీ ఆఫీస్ నందు గురువారం విద్యార్థి యువజన సంఘాల నాయకులు బందేల. ఓబులేసు, షేక్. రియాజ్, జయరాజు, పూల వెంకట్ (ఆర్ ఎస్ ఏ, డి ఎస్ వై ఏ, టీ ఆర్ ఎస్ ఎఫ్) ల ఆధ్వర్యంలో ఆర్ జే డి రవి అవినీతి అక్రమాలపై పోస్టర్ల కార్యక్రమం నిర్వహించి, ఈ సందర్భంగా నాయకులు ఆర్ జే డి ని ఉద్దేశించి మాట్లాడుతూ కడప జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ సంయుక్త కళాశాలల అధికారిగా కొనసాగుతున్న రవి ని వెంటనే ప్రభుత్వం సరెండర్ చేసుకోవాలని ఆయన చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఆయన కడప జిల్లాలో ఒక కళాశాలకు ప్రిన్సిపాల్ గా ఉంటూ దాదాపు 15 ఏళ్లుగా ఆర్ఐఓ గా , డివిఈఓ గా ఆర్ జెడిగా కొనసాగుతూ ఎయిడెడ్ ప్రభుత్వ లెక్చరర్ల పోస్టుల నుండి టైపిస్టు , కాంట్రాక్ట్ లెక్చరర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టుల వరకు అక్రమ మామూళ్లకు తెరలేపి ఇంటర్మీడియట్ విద్యను అవినీతిమయం లోకి నెట్టడంలో ఈయన రాయలసీమ ప్రాంతంలో కీలక పాత్ర పోషించారు అలాగే గతంలో కడప బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ ఉన్నప్పుడు అక్కడ పని చేస్తే ఒక లెక్చరర్ రామకృష్ణారెడ్డి అనే ఆయన అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఆయనను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన ఆర్ఐఓ హెూదాలో రవి అతడిని వెనుకేసుకొని రావడము అతను కూడా ఆ కేసులో కీలక బాధ్యత వహిస్తూ కేసు నమోదు కావడం జరిగినది ఈ విషయంపై వారు ఇంకా వాయిదాలకు కూడా తిరుగుతున్నారు, అలాగే చాలా కళాశాల నందు

**నాడు -నేడు**

పనులు జరిగిన దాంట్లో ఎటువంటి విజిట్ చేయకుండా ఆ కళాశాలలో బిల్లు చేసుకున్న కూడా ఆ బిల్లులను తిరిగి ప్రభుత్వానికి ఇవ్వడంలో ఈయన కృషి చేయలేదు కర్నూలు లో ఆర్ఐఓ గురురాజ శెట్టి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రైవేటు కాలేజీలకు వత్తాసు పలుకు తున్నారని బదిలీ పోస్టుల వ్యవహారంలో లెక్చరర్ లను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని నంద్యాల పట్టణంలోని వెలాసిటీ ఒక ప్రవేటు జూనియర్ కళాశాలకు ఎటువంటి సదుపాయాలు లేకున్నా ఆ కాలేజీ యాజమాన్యం విచ్చలవిడిగా డబ్బులు రాబడుతున్న ఈ విషయాన్ని అక్కడ విద్యార్థి సంఘాలు ఆర్జెడి కి ఫిర్యాదు చేస్తే ఆర్జెడి తూతూ మంత్రంగా విచారణను ముగింపు చేసి అక్కడ కూడ అవినీతికి తెర లేపడం జరిగింది. ఈయన ప్రస్తుతం కడప జిల్లాలోని వీరప్పనాయుని పల్లె ప్రిన్సిపాల్ గా కొనసాగుతూ అక్కడ ఉద్యోగం చేస్తున్నాడో లేదో అయితే మాకు విద్యార్థి సంఘాలుగా అనుమానం కలుగుతావుంది, పూర్తిస్థాయిలో ఆ ప్రిన్సిపాల్ హెూదానన్న రద్దు చేయండి లేదా శాశ్వత ఆర్జెడిగన్నా కొనసాగే బాధ్యతలను ఆయనకు ఇస్తే కనుక ఈ ఇంటర్మీడియట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అవినీతి మాయం చేస్తాడని చెప్పేసి మేము విద్యార్థి సంఘాలుగా ఈ ప్రభుత్వాన్ని కోరుతా ఉన్నాము, రేపు భవిష్యత్ కార్యా చరణ ప్రకారము మరొకసారి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి అలాగే రాష్ట్ర ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు కూడా ఆయనకు వత్తాసు పలకడం చాలా విడ్డూరంగా ఉంది మేము గతంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమి షనర్ కి ఫిర్యాదు చేస్తే ఇంతవరకు ఆయన పై చర్యలు తీసుకున్న దాఖలాలు అయితే లేవు, తక్షణమే ఈయనను ప్రభుత్వానికి సరెండర్ చేసుకో వాలని అవినీతి పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరుతు న్నామన్నారు. ఆయన అవినీతి అక్రమాలపై స్వచ్ఛందంగా ఏసీబీ, సిబి సిఐడి విచారణ వేపించుకొని ఆయన నిజాయితీని రుజువు చేసుకోవాలని విద్యార్థి యువజన సంఘా లుగా మేం కొరతున్నా మన్నారు, లేని పక్షం లో ఈ సమస్యపై పెద్ద ఎత్తున రాష్ట్ర ఉద్య మాలకు అన్ని విద్యార్థి సంఘాలను కలుపు కొని పిలుపునిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేస్తూన్నాం అన్నారు.

# గ్రామాల్లో అటహాసంగా పల్లె పండుగ

### సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):-** ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండగ కార్యక్రమం గ్రామాల్లో అట్టహాసంగా జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉపాధి హామీ నిధులతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని ఏ కోడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ మన్నే జ్ఞానభరణం అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరిడి చిన్న సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కాగ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరి పంచాయతీరాజ్ ఏఈ వెంకట రాముడు ఏపీఓ వసుధలతో పాటు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



రాష్ట్రంలో 80 శాతం జనాభా కలిగినటువంటి వాల్మీకులందరినీ ప్రాంతీయ వ్యత్యాసం లేకుండా ఎస్టీ జాబితాలో చేర్చి సామాజిక న్యాయం కల్పించాలని మండల వాల్మీకి పోరాట కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం ఆశ్వయుజ బహుళ పౌర్ణమి నాడు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు స్థానిక సీతారామాలయ దేవస్థానం లో ఘనంగా నిర్వహించారు. అనంతరం వాల్మీకులందరూ ఐక్యంగా బైకులపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని వాల్మీకులందరూ మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రాంతీయ వ్యత్యాసం లేకుండా వాల్మీకులందరినీ ఒకే తాటిపై తీసుకుని వచ్చి సమన్యాయం చేయాలని కూడా ప్రతి వాల్మీకి సోదరులకు కూడా న్యాయం జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు ,చర్యలు తీసుకోవాలని వాల్మీకులు ముక్తకంఠంగా తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకులు లాయర్ బాబు, పిన్నాపురం శీను, ట్రాక్టర్ నాయుడు ,మురారి రాజు, ఎల్ల కిట్టు, గ్రామంలోని వాల్మీకులందరూ పాల్గొన్నారు.

### ప్రార్థన మందిరాలు, విద్యాసంస్థలకు చేరువలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపులకు అనుమతి ఇవ్వరాదు : సన్నల సాయిరాం రెడ్డి



**నంద్యాల, అక్టోబర్ 17, రిపబ్లిక్ న్యూస్ ::** ప్రార్థన మందిరాలు విద్యా సంస్థ ఉన్నచోట మద్యం షాపులకు నిబంధనలకు విరుద్ధంగా పరిమిషన్ ఇవ్వకూడ దు మద్యం షాపులు ఏర్పాటు చేసి ఉంటే వాటిని వెంటనే అక్కడి నుంచి తొలగించాలని ముఖ్యంగా విద్యార్థులకు మహిళలకు ఇబ్బంది కలవకుండా ఉండాలని అంతేకాకుండా ఇటీవల జరిగినటువంటి అనేక సంఘటన లు మహిళలకు మరియు చిన్న పిల్లలపై జరిగినటువంటి లైంగిక దాడులకు ముఖ్య కారణం మద్యం , డ్రగ్స్, గంజాయి సేవించడమే అని కావున అధికారులు వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### ఆళ్లగడ్డలో బలిజ సంఘీయులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ వర్ధంతి వేడుకలు...

**ఆళ్లగడ్డ అక్టోబర్ 17 రిపబ్లిక్ న్యూస్** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని టీ.బీ. రోడ్డులోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద గురువారం శ్రీ కృష్ణదేవరాయల వర్ధంతి వేడుకలను నియోజవర్గ బలిజ సంఘం నాయకుడు నల్లగట్ల బాలుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజవర్గ సంఘం అధ్యక్షుడు నల్లగట్ల బాలుడు, బలిజ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘ నాయకుడు నల్లగట్ల బాలుడు, మరియు జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఇరువురు మాట్లాడుతూ రాయలసీమను రతనాలసీమగా మార్చిన ఘనత శ్రీకృష్ణదేవరాయలకే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బలిజలను బీసీ జాబితాలో చేర్చి అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు డాక్టర్ ఎం వి ప్రసాద్, ఏరువా కృష్ణమూర్తి, రామదాసు,సిద్ది సత్యనారాయణ, నరసయ్య, అర్జీ గారి శ్రీనివాసులు, పాంపల్లి మద్దిలేటి, అర్జీ గారి ఎక్స్ ఆర్మీ నరసింహులు, వెంకటసుబ్బయ్య, మంగమ్మగారి ప్రసాద్, చంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్ల నిర్మాణాల వేగాన్ని పెంచండి.

## గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 2.19 కోట్ల రూపాయల జమ.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 17, రిపబ్లిక్ న్యూస్ ::** ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పెంచి వేగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాల్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి, హౌసింగ్ ఈఈ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో తిరిగి లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాల వేగాన్ని పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుల ఇబ్బంది తెలుసుకొని ఇసుక, సిమెంటు ఇతర మెటీరియలలో సరఫరా లో ఉన్న ఇబ్బందులను తొలగించాలన్నారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతి కూడా అధ్వాన రీతిలో ఉందని పనితీరు మెరుగుపరచుకొని పురోగతి సాధించాలన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలోని 850 గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 1.94 కోట్ల రూపాయలు తమ ఖాతాల్లో జమ అయిందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న 80 మంది లబ్ధిదారులకు 25 లక్షల రూపాయలు జమ అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే సంబంధిత మొత్తాలు లబ్ధిదారుల ఖాతాలలో జమ అవుతాయన్న విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వచ్చే వారానికి మంచి పురోగతి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.




# వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయండి.

## ఉపాధి హామీ లక్ష్యాలను చేరుకోండి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి ,అక్టోబర్ 17, రిపబ్లిక్ న్యూస్ :** పల్లె పండుగలో శంకుస్థాపన సిసి రోడ్లకు వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి, హౌసింగ్ ఈఈ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన 1026 సీసీ రోడ్లకు వర్క్ ఐడి వారీగా వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ, మండల ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. మండలానికి 1000 చొప్పున సోక్ పిట్స్, ఎగువ ప్రాంతాల్లో ఫారం ఫాండ్స్, వందరోజుల పని దినాలు, గోకులం షెడ్లు, రూఫ్ వాటర్ స్ట్రక్చర్ నిర్మాణాలు, నర్సరీలు, పల్లె వనాల పనులకు ప్రతిపాదనలు సమర్పించి పరిపాలన ఉత్తర్వులు పొందాలని కలెక్టర్ తెలిపారు. వచ్చేవారం నుంచి సంబంధిత అంశాలపై సమీక్షిస్తానన్నారు. లేబర్ బడ్జెట్లో గోస్పాడు, మిడుతూరు, దొర్నిపాడు, పాములపాడు మండలాల్లో ప్రగతి అధ్వానరీతిలో ఉందని వచ్చే వారానికి మెరుగు పరచకపోతే సంబంధిత ఏపీఓలను జిల్లా కేంద్రానికి పిలిపించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ లక్ష్యాలను నీరుగార్చే ఏపీవోలు జిల్లాల అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. హౌసింగ్ మాండేస్ చేయడానికి కూడా ఎందుకు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. వందరోజుల పని దినాల లక్ష్యంలో కూడా పాణ్యం, గోస్పాడు, చాగలమర్రి, బనగానపల్లె మండలాలు జీరో ప్రగతి చూపారని అసంతృప్తి వ్యక్తం చేశారు. మంచి వర్షాలు పడుతున్నా మొక్కల పెంపకంలో డోన్, కోయిలకుంట్ల, ప్యాపిలి మండలాలు ప్రగతి చూపడం లేదన్నారు. ఈ వారం మూడు ఫారం పాండ్స్ పూర్తి చేశారని, డోన్ లో వాటర్ టేబుల్ పెంచాల్సిన అవసరం ఉందని ఒక్కో మండలానికి 30 ఫారం పాండ్స్ చొప్పున లక్ష్యాన్ని కేటాయించాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న రూఫ్ వాటర్ హార్వెస్ట్ స్ట్రక్చర్లను 15 రోజులలో పూర్తి చేయాలని ఏపీడీలను కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరులో 2, డోన్ లో 5, కోవెలకుంట్ల 5, నంద్యాలలో 2 రూఫ్ వాటర్ షెడ్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే పూర్తికాని గోకులం షెడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీడీలను ఆదేశించారు.


# సకాలంలో స్పందించిన నంద్యాల జిల్లా పోలీసులు

## పోయిందనుకున్న బంగారం 24 గంటల లోపల ఫిర్యాదు దారులకు అందజేసిన నంద్యాల త్రీ టౌన్ పోలీసులు

## నంద్యాల త్రీ టౌన్ పోలీస్ అధికారులకు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితురాలు

**నంద్యాల క్రైం, అక్టోబర్ 17, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల మండలం రైతు నగరం గ్రామానికి చెందిన శైలజ అను ప్రయాణికురాలు హైదరాబాద్ నుండి నెల్లూరు బయలుదేరిన ఏఆర్ ట్రావెల్స్ ప్రయాణిస్తూ తన గమ్యస్థానం నంద్యాల రైతు నగరం వద్ద దిగిపోతూ 06 తులాల బంగారు ఆభరణాలు కలిగిన తన యొక్క బ్యాగ్ ను మర్చిపోవడం బస్సు దిగి వెళ్లిపోవడం జరిగింది. వెంటనే బాధితురాలు నంద్యాల త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సకాలంలో నంద్యాల త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి స్పందించి తన సిబ్బంది సహాయంతో ఏఆర్ ట్రావెల్స్ లో ప్రయాణించిన ప్రయాణికుల వివరాలను సేకరించి వారి ఫోన్ నెంబర్ ఆధారంగా ప్రతి ఒక్కరికి ఫోన్ చేసి విచారణ చేసి పోగొట్టుకున్న బ్యాగును అందులోని ఆరు తులాల బంగారమును ఫిర్యాదికి 24 గంటల లోపల అందించడం జరిగింది. సకాలంలో స్పందించి తన యొక్క ఆరు తులాల బంగారు ఆభరణాలను ఇప్పించిన నంద్యాల పోలీస్ వారికి శైలజ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆది కావ్యం రామాయణాన్ని మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి వాల్మీకి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, అక్టోబర్ 17( రిపబ్లిక్ న్యూస్):** ఆది కావ్యం రామాయణాన్ని మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు..

గురువారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేటగాడైన రత్నాకరుని నుండి మహర్షి వాల్మీకి గా మారిన తీరును వివరించారు. వారి జీవిత చరిత్ర ఆధారంగా ఏ పని చేయాలి, ఏ పని చేయకూడదని తెలుస్తుందన్నారు.. కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారు అని లోకానికి చాటి చెప్పారని, రామాయణ మహా కావ్యం ద్వారా ధర్మబద్ధంగా ఎలా జీవించాలి అని మానవాళికి మార్గదర్శనం చేసిన ఆది కవి మహర్షి వాల్మీకి అని కలెక్టర్ కొనియాడారు.. వారిని గురువుగా, ఆదర్శంగా తీసుకుని మనం కూడా ఇతరులకు సాయం చేసే తత్వాన్ని అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. మన కుటుంబ పోషణ తో పాటు అవసరం ఉన్న వారిని ఆదుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు... రాష్ట్ర ప్రభుత్వం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటో%శీ%దన్నారు. వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించాలని, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేయాలని తదితర విషయాలను ప్రస్థావించారని, జిల్లా స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు తమ పరిధిలో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు..

పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారికంగా జరుపుకోవడం సంతోషదాయకమని తెలిపారు. మహర్షి వాల్మీకి రామాయణం ద్వారా నిర్దేశించిన ధర్మ మార్గంలో నడవాలని తెలియజేశారు. . వాల్మీకుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని పేర్కొన్నారు .

జిల్లా హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్, ఆంధ్రప్రదేశ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై డైరెక్టర్ మహేష్ నాయుడు, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, నాయకులు కప్పట్రాళ్ల బొజ్జమ్మ ,కుబేర స్వామి, సత్రం రామకృష్ణ, నక్కమిట్టల శ్రీనివాసులు, గడ్డం రామకృష్ణ, వినోద్ కుమార్ లు తదితరులు మాట్లాడుతూ వాల్మీకులు చైతన్యం పొంది, బాగా చదువుకుని, ఆర్థికాభివృద్ధి సాధించాలని, వాల్మీకులను ఎస్టీలుగా పరిగణించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ సందర్భంగా సంఘాల నాయకులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు .

అనంతరం అంతర్జాతీయ పారా ఒలింపిక్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన రామాంజనేయులు, నేషనల్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వీరేశ్ ను జిల్లా కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు తదితరులు సత్కరించారు.

అంతకుముందు గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద ఉన్న



మహర్షి వాల్మీకి విగ్రహానికి జిల్లా కలెక్టర్, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, బిసి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..

కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ ముంతాజ్, ఏపి సివిల్ సప్లైస్ డైరెక్టర్ మహేష్ నాయుడు, ఏపి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, బిసి సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, సహాయ కార్మిక శాఖ అధికారి సాంబశివరావు, వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణమ్మనాయుడు, బేతం కృష్ణుడు, కుబేర స్వామి, బాల సంజన్న, సత్రం రామకృష్ణుడు, గిడ్డియ్య, జె.శ్రీనివాసుల నాయుడు, ప్రొ.హనుమంతప్ప, జ్ఞానేశ్వరమ్మ, నక్కలమిట్ట శ్రీనివాసులు, గడ్డం రామకృష్ణ, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, సాంబశివరావు, వినోద్ కుమార్, రామచంద్రనాయుడు, మండ్ల శేఖర్, రవిశంకర్ నాయుడు, చౌడప్ప నాయుడు, శ్రీనివాస నాయుడు, వీరాంజనేయులు, బత్తుల లక్ష్మీకాంతయ్య, దేవపూజ ధనుంజయచారి, మల్లికార్జున నాయుడు బిసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయణంలోని మహాకావ్యాలను ఆదర్శంగా తీసుకోండి.



## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 17, రిపబ్లిక్ న్యూస్ :**

వాల్మీకి రచించిన రామాయణ మహా కావ్యాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మహాకవి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, తదితరులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని అందరి సమక్షంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబం ఎలా ఉండాలి, సత్ప్రవర్తనతో ఎలా మెలగాలి, సమాజం ఒక సన్మార్గంలో నడవడానికి ఎటువంటి ఆచరణలు ఉన్నాయన్న విషయాలు రామాయణంలో చక్కగా ప్రస్ఫుటించారని వీట న్నింటినీ ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కలెక్టర్ సూచించారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని దేశమంతా రామాయణంలోని శ్లోకాలను

పఠిస్తూ శోభాయాత్ర నిర్వహించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు.



# ప్రభుత్వ ఖాజీల సమస్యలను పరిష్కరిస్తాం

## మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

## ప్రభుత్వ ఖాజీల తో మంత్రి ఫరూక్ సమావేశం

**అమరావతి అక్టోబర్ 17(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల సమస్యలన్నింటినీ ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని మైనారిటీ సంక్షేమ న్యాయశాఖ పేషీలో మంత్రి ఫరూక్ తో రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల ప్రతినిధులు సమావేశమయ్యారు. తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె హర్షవర్ధన్, వర్క్ బోర్డ్ సీఈవో అబ్దుల్ ఖదీర్ కు ఖాజీల సంఘం తరపున సవివరంగా వివరించారు. ఖాజీల ప్రతినిధులు మంత్రి ఫరూక్ దృష్టికి పలు సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు.

**వైసీపీ ప్రభుత్వ తీరు గర్హనీయం**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీలుగా కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నామని,పదే పదే సమస్యలను గత వైసిపి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ వైసిపి ప్రభుత్వం పరిష్కరించలేదని మంత్రి ఫరూక్ కు వివరించారు.తమ సమస్యలన్నీ చాలా న్యాయమైనవని,పరిష్కరించడానికి సహేతుకమైనవని వీలైనంత త్వరగా పరిష్కరించి మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న సంకేతాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. సియం నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంపై ముస్లిం సమాజంలోని మెజారిటీ వారికి అపారమైన విశ్వాసం, ఉందని, ముస్లిం సమాజం సురక్షితంగా ఉంటుందని తాము అందరం బలంగా విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. సుపరిపాలన కోసం ఎలాంటి సంకోచం లేకుండా టీడీపీని గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తామంతా సమిష్టిగా ఓటేశామని, ముస్లిం సమాజ అభివృద్ధి కొరకు, రాష్ట్ర సంక్షేమం కోసం నారా చంద్ర బాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడడానికి తాము (ప్రభుత్వ కాజీలు) కష్టపడి పని చేసామని,ముస్లిం సమాజ ప్రజలను ప్రేరేపించి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేశామని పేర్కొన్నారు.

**మంత్రి దృష్టికి ప్రభుత్వ ఖాజీల సమస్యలు**

దుల్హన్ పథకం కింద ప్రయోజనం పొందేందుకు గత ప్రభుత్వం విధించిన అసమంజస నిబంధనను మార్చాలని కోరారు.

వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ ఖాజీల నియామకంలో చట్ట నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఖాజీ ల సంఘం నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఖాజీల చట్టం, 1880 ప్రకారం ప్రభుత్వం ఖాజిలను నియమిస్తుందని, ఇది కేంద్ర ప్రభుత్వ చట్టమని, ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ ఖాజీని మాత్రమే నియమించడం ఇప్పటివరకు జరుగుతున్నదని అన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒకే ప్రాంతానికి ఒకరి కంటే ఎక్కువ మంది ఖాజీలను నియమించి ముస్లిం సమాజంలో విభజనలను, సమస్యలను సృష్టించిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ చట్ట వ్యతిరేక చర్యలతో ఖాజీల పవిత్రత, విధులను పాడు చేసే ఎన్నో అవాంతరాలు తలెత్తాయని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒక అసెంబ్లీకి ఒక ఖాజీని మాత్రమే నియమించాలని మంత్రి ఫరూక్ కు విన్నవించారు.

ప్రస్తుతం ఒక ప్రభుత్వ ఖాజీ ఉన్నచోట మరొక ఖాజీని నియమించ కూడదని లేదా అదనపు ఖాజీని నియమించకూడదని కోరారు. గతంలో 3 మరియు 10 సంవత్సరాల కాల పరిమితితో ఖాజీల నియామకం జరిగిందని, కాల పరిమితి రద్దుచేసి వారి పోస్టులను క్రమబద్ధీకరించాలని కోరారు.

ముస్లిం సమాజ ప్రయోజనాల కోసం వివాహ ధ్రువీకరణ పత్రాలు ( నిఖానామా), విడాకుల ధ్రువీకరణ పత్రాలు(ఖులా ) అన్ని ప్రభుత్వ అధికారుల చేత ఆమోదించబడతాయని, నిఖా చేయడానికి ఒక నిర్దిష్ట సమయం ఉంటుందని ఆ సమయం దాటితే ఆరోజు వివాహం జరగదని కూడా పేర్కొనాలని కోరారు. వధువు కుటుంబం నుండి వరకట్నాన్ని తీసుకోలేదని పేర్కొంటూ వరుడు అతని తరుపు కుటుంబం నుంచి ఒక డిక్లరేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ప్రాంతంలో ఉన్న ఎయిడెడ్, నాన్ ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల్లో ఉర్దూ భాషను ద్వితీయ భాషగా పరిగణించడం ఎంతో అవసరమని ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రభుత్వ ఖాజీల కోసం ఒక ప్రత్యేకమైన యాప్ ను క్రియేట్ చేయడం ద్వారా ఖాజీలు అందరిని ఒకచోట పొందుపరచడం, వివాహ బుక్ లెట్లు ఇతర పూర్తి వివరాలను తయారుచేసి ఒక పద్ధతిని అనుసరించడం ద్వారా రాష్ట్రమంతటా ఒకే విధానం, ఏక రీతి చార్జీలు అమలయేటట్టుగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ విధానంలో సంబంధిత ఖాజీ సూచన, ప్రామాణికత తప్పనిసరి చేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు నుండి వివాహ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం ద్వారా ప్రస్తుతం ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు.

తమిళనాడు రాష్ట్రంలో ప్రభుత్వ ఖాజీలకు ఇస్తున్న తరహాలోనే ఆంధ్రప్రదేశ్లో కూడా గౌరవ వేతనాలు ఇవ్వాలని కోరారు.

రాజధాని అమరావతిలో ఖాజీ బోర్డు, ఖాజీభవన్ ఏర్పాటుకు ప్రత్యేక బిల్లు ను రూపొందించి అమలు చేయాలని కోరారు.

**సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తాం – మంత్రి ఫరూక్**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఖాజీల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఖాజీలందరి తరపున పలువురు ఖాజీలు వారి సమస్యలను తన దృష్టికి పూర్తిస్థాయిలో తీసుకువచ్చారని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల సంక్షేమం కోసం దుల్హన్ పథకాన్ని అమలు చేశామని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వం హయంలో మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా తుంగలో తొక్కారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యమైన మైనార్టీ సంక్షేమ పథకాలన్నీ తిరిగి పునరుద్ధరించేందుకు ఇప్పటికే కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. ఖాజీలందరు నైతికతతో న్యాయంగా సేవలందించాలని, చట్ట పరిధిలో పనిచేసి మన్ననలు పొందాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఖాజీ ల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని మంత్రి ఫరూక్ ప్రభుత్వ ఖాజీల ప్రతినిధులకు హామీ ఇచ్చారు.





printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com